క్లుప్తంగా

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి


అరకు ఎంపీ మాధవిని కలిసి జెడ్పీటీసీ శెట్టి రోషిణి, నాయకులు

అరకులోయ రూరల్: ప్రస్తుతం ఎండ తీవ్రత వల్ల గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను అరకు ఎంపీ గొడ్డేటి మాధవి దృష్టికి తీసుకెళ్లినట్టు జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి తెలిపారు. ఈ మేరకు నాయకులతో కలిసి ఆమె ఎంపీ మాధవిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి తదితర సమస్యలపై ఎంపీ మాధవి తక్షణమే స్పందించారని, సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశించారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గాసి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, నాయకుడు అశోక్‌కుమార్ తదితరులున్నారు.

గొర్రెలు,మేకలకు డీవార్మింగ్

దుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా ఉన్న గొర్రెలు,మేకలకు డీవార్మింగ్ తప్పని సరిగా చేయించాలని పశుసంవర్ధక వైద్యాధికారులు గౌతమ్,రాజశ్రీ అన్నారు.సోమవారం కురిడి పంచాయతీ గొందిగుడ,బలియగుడ, కురిడి, జంగిడివలస, నారింజవలస, నిమ్మగెడ్డ గ్రామాల్లో పశుసంవర్ధక సిబ్బంది గ్రూపులుగా ఏర్పడి గొర్రెలు,మేకలకు డీవార్మింగ్ కార్యక్రమం నిర్వహించారు. సిబ్బంది త్రినాథ్‌రావు,అనంతరావు,సంజీవరావు ,అప్పారావు ,మనోజ్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా నాగమ్మ


తహసీల్దార్‌నాగమ్మకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది

దుంబ్రిగుడ: స్థానిక తహసీల్దార్‌గా నాగమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పనిచేస్తున్న ఆమెను పదోన్నతిపై దుంబ్రిగుడ బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన నాగమ్మకు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆర్‌ఐ హరి, వీఆర్వోలు రవి, ప్రసాద్ ఉన్నారు.

పాముకాటుతో బాలికకు అస్వస్థత

అనంతగిరి: లక్ష్మీపురం గ్రామానికి చెందిన నందుల గోపిక(12) అనే బాలిక ఆదివారం రాత్రి ఇంటి సమీపంలోని పాముకాటుకు గురైంది. బాలిక అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు వెనువెంటనే అనంతగిరి పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలు నిమిత్తం ఎస్.కోట ఆస్పత్రికి తరలించారు. బాలిక ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

టీచర్‌ను నియమించాలని వినతి

ముంచంగిపుట్టు: వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలోని జియూపీ పాఠశాలలో టీచర్‌ను నియమించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేసి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యాశాఖాధికారులకు వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో 45 మంది విద్యార్థులున్నారని, ఉపాధ్యాయుడు లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కరించాలని వినతిలో కోరారు.

అంగన్‌వాడీ పిల్లలకు సర్టిఫికెట్లు

వై.రామవరం: స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎంపీపీ కె.ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, సర్పంచ్ బాలురెడ్డి తదితరులు సర్టిఫికెట్లు అందజేశారు. నాయకులు నారాయణరావు, తిరుపతిరెడ్డి, సచివాలయ మహిళా పోలీసు దీప, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై జేసీకి వినతి

సాక్షి,పాడేరు: పాడేరు జిల్లా ఆస్పత్రితో పాటు ప్రాంతీయ ఆస్పత్రులు, సీహెచ్‌సీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్‌లు తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్‌తో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నాగరాజు, ఉమామహేశ్వరరావు, దనలక్ష్మి, పద్మలత, చిలకమ్మ, స్వాతి, భారతి, రమాదేవి, వసంతకుమారి తదితరులున్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట


పాచెలి గ్రామంలో స్థానికులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి


చేదుపుట్టులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

జి.మాడుగుల: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలో వంతాల సచివాలయంలో పరిధిలో పాచెలి, కుమ్మరిగుంట, వంట్లమామిడి, ముగమత్రి, కర్జపల్లి, తియ్యమామిడి గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 176 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించి, ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారుప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యలు తెలుసుకొని, పరిష్కారించడం సాధ్యమవుతోందన్నారు. పార్టీలకతీతంగా పారదర్శకంగా అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరించి, మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, పాంగి చిట్టిబాబు, సర్పంచ్‌లు కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, సచివాలయ మండల కన్వీనర్ కళ్యాణ్, సచివాలయ కన్వీనర్లు సూర్యప్రకాష్‌నాయుడు, విజయ్‌కుమార్, ఉమా కళ్యాణ్, సొంబాబు, మాజీ సర్పంచ్‌లు దేముళ్లనాయుడు, సత్యనారాయణ, మత్స్యలింగం, వార్డు సభ్యులు బొంజుబాబు, కృష్ణారావు, దేవయ్య, కొండబాబు, నాయకులు లక్ష్మీనాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

పెదబయలు: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని కిముడుపల్లి పంచాయతీ చేదుపుట్టు. జముదాలు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 130 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందిస్తోందన్నారు. సీఎం జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టం చేశారు. శివారు గ్రామాలకు కూడా రోడ్డు సదుపాయం కల్పిస్తోందన్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఎంద్రిక పర్వతానికి వెళ్లేందుకు ప్రధాన రోడ్డు నుంచి పులిగొంది గ్రామం వరకు తారురోడ్డు నిర్మాణం జరిగిందన్నారు.పెదకోడాపల్లిలో పీహెచ్‌సీ మంజూరైయిందని చెప్పారు. ఇంటింటా వచ్చి పథకాలు అందుతున్నాయా లేదా అని అడగడం ఎంతో సంతోషమని, ఇలాంటి సీఎంకు, ఎమ్మెల్యేకు ఎప్పుడు రుణపడి ఉంటామని గ్రామస్తులు చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, జెడ్పీటీసి సభ్యుడు కూడ బొంజుబాబు.మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరావు, ఎంపీటిసి అప్పారావు, మాజీ జెడ్పీటీసీ గంగాభవాని, మాజీ వైస్ ఎంపీపీ శాంతి, మాజీ సర్పంచ్ విశ్వనాథం, నాయకులు సూరయ్య, రాజారావు, కనకరాజు, అప్పారావు, భూపతి నాయుడు, బాలరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మన్యానికి గిరిజనేతర ఉపాధ్యాయులను నియమించొద్దు


ముంచంగిపుట్టు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

అరకులోయ రూరల్/కొయ్యూరు/ముంచంగిపుట్టు/జి.మాడుగుల : మైదాన ప్రాంత గిరిజనేతర ఉపాధ్యాయుల ఏజెన్సీ బదిలీలను రద్దు చేయాలని కోరుతూ అరకులోయ, కొయ్యూరు, ముంచంగిపుట్టు ప్రాంతాల్లో గిరిజన సంఘం, సీపీఐ నాయకులు సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జీవో నంబర్-3పై సుప్రీంకోర్టులో పిటిషన్ ఉండగా, బదిలీలు చేయడం సరికాదన్నారు. జిల్లాలో 400 మంది గిరిజనేతర ఉపాధ్యాయులను బదిలీలను నిలుపుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాలను అరకులోయలో ఆర్‌ఐ సత్యనారాయణకు, కొయ్యూరులో తిరుమలరావుకు, ముంచంగిపుట్టులో తహసీల్దార్ నర్సమ్మకు, జి.మాడుగులలో తహసీల్దార్ అప్పలస్వామికి వినతిపత్రాలను అందజేశారు. కిల్లో సురేంద్ర , బాలదేవ్, సూరిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై వర్క్‌షాపు నేడు

జి.మాడుగుల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాయలంలో మంగళవారం ఉదయం 10గంటలకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో చంద్రశేఖరరావు, తహసీల్దార్ అప్పలస్వామి చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

శివారు గ్రామాలకు రహదారులు


గూడమాలిపుట్టులో రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ బాబూరావు, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని పెడదూడ పంచాయతీ గూడమాలిపుట్టు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.5 లక్షల నిధులతో చేపట్టనున్న 100 మీటర్ల సీసీ రోడ్డు పనులకు సోమవారం సర్పంచ్ బాబురావు, నేతలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబూరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అధ్వాన దారులతో అవస్థలు పడ్డ గిరిజనులకు జగనన్న ప్రభుత్వం కోట్లాది రూపాయలతో రోడ్లు నిర్మిస్తుండడంతో హర్షణీయమన్నారు. శివారు గ్రామాల్లోనూ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎంఈవోగా రామన్న

గూడెంకొత్తవీధి: గూడెంకొత్తవీధి మండల విద్యాశాఖ అధికారిగా కె.బాలన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఎంఈవోగా పనిచేసిన చంద్రశేఖర్‌కు శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్లారు. పెదబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామన్నకు పదోన్నతి కల్పించి గూడెంకొత్తవీధి ఎంఈఓగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రోడ్డు పనులు ప్రారంభం


కొత్తపల్లిలో మట్టిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ ఈశ్వరరావు

జి.మాడుగుల: కొత్తపల్లి లో పంట పొలాలకు ఉపాధి హామీ పథకం కింద మట్టి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ కిముడు రాంబాబు ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం పనులను వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. ఎంపీటీసీ సభ్యుడు ఈశ్వరరావు, గ్రామ వలంటీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పీఎంఈజీపీ రుణాలపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్‌బీఐ మేనేజరు నాగరాజు

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ఏపీఎం మధుబాబు అధ్యక్షతన పీఎంఈజీపీ పథకంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వల్లాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి మాట్లాడుతూ పీఎంఈజీపీ రుణాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ రుణాలు అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరారు. ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ నాగరాజు పీఎంఈజీపీ రుణాలపై అవగాహన కల్పించారు. సచివాలయ కార్యదర్శి మధుసూధన రాజు, వెలుగు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్


గంగవరంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో బహుమతులు అందుకున్న టెన్త్ టాపర్లు, ప్రజాప్రతినిధులు

గంగవరం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో సోమవారం జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, ఏజెన్సీలో డీఈవో వై.మల్లేశ్వరరావు, ఏటీడబ్ల్యూవో ఎం.హాసిని పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గంగవరం, టేకులవీధి, వేములోవ , మోహనాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కొత్తాడ కేజీబీవీలో పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన 21 మంది విద్యార్థులను సన్మానించి, నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రద్ధగా పాఠశాలలకు పంపాలని కోరారు. అనంతరం ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావుమాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమన్నారు. గిరిజన విద్యార్థులు ఉన్నత విద్య చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏటీడబ్ల్యూవో హాసిని మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని తదగనుగుణంగా కష్టపడి చదవాలన్నారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వాకాడ ధనలక్ష్మి, శిరీష, శ్రీవల్లిలను అభినందించారు. వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, స్థానిక సర్పంచ్ కలుముల అక్కమ్మ , హెచ్‌ఎంలు ఝాన్సీహేన్సన్, బి.నాగేశ్వరరావు, గీతాంజలి, బాలరాజు, కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మావతి తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యాఖ్యాతగా సీనియర్ ఉపాధ్యాయురాలు ఉమాదేవి వ్యవహరించగా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదో తరగతి ర్యాంకర్లను విద్యార్థులు జ్యోత్స్న, భూమిక, శైలు తదితరులను సన్మానించి, నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ అందజేశారు. హెచ్‌ఎం సుజాత, టీచర్లు రాము, కన్యకుమారి పాల్గొన్నారు.

కొయ్యూరు: జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతి ర్యాంకర్లను విద్యార్థులు సిద్దార్థ, మహేంద్ర, జాన్‌బాబు, రమేష్, దాసులను సన్మానించి, నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. డౌనూరు ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాసు, వార్డెన్ హరిదేవ్ పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగాపదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన కిల్లో సాయి, ఎస్.హిమబిందు, ఎస్.కె.సుమీట్, వి.అనిల్, లకే సైమన్, జయరాజ్‌లకు సర్టిఫికెట్లు, నగదు అందజేశారు. సర్పంచ్ వల్లి ప్రసాద్, ఎంపీటీసీ సాంబమూర్తి, పాఠశాల కమిటీ చైర్మన్ నీతు, హెచ్‌ఎంలు కామేశ్వరరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో కెవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో పదో తరగతి టాపర్లకు నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యా కమిటీ చైర్మన్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ మంగా బొజ్జయ్య, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడ్డతీగల: స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శాంతిమతి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు నగదు, ప్రశంసాపత్రాలను ఎంపీటీసీ నక్కా ఈశ్వరి అందజేశారు. అనంతరం విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేశారు.

అడ్డాకులకు గిరాకీ

- పెరుగుతున్న ధరలు
- ఆనందంలో గిరిజనులు


హుకుంపేట సంతలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న అడ్డాకులు కట్టలు

హుకుంపేట: ఏజెన్సీలోని పలు ప్రాంతల అడవుల్లో సహాజసిద్ధంగా ఏర్పడిన అడ్డాకులు గిరిజనులకు జీవనధారంగా మారాయి. వేసవి కాలం, శీతాకాలాల్లో నిరుపేద గిరిజనులు ఈ అడ్డాకుపైనే ఆధారపడి జీవిస్తారు. ప్రస్తుతం ఈ అడ్డాకులకు ఎన్నడు లేనంతగా వారపు సంతల్లో ధరలు పెరిగాయి. దీంతో గిరిజనులు అటవీ ప్రాంతాల్లో అడ్డాకులు సేకరణలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా అడ్డాకులు సేకరించేందుకు కొండలపైనే గడుపుతున్నారు.

వారపు సంతల్లో విక్రయాలు

ప్రస్తుతం అడ్డాకులకు గత వారం కంటే ఈ వారం అధిక ధరలు పలుకుతున్నాయి. గత వారం అడ్డాకుల కట్టలు కావిడి రూ.800 నుంచి రూ.1200 వరకు పలికింది. ఈ వారం కావిడి రూ.1600 నుంచి రూ.2000కు పైగా ఉండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తీగలవలస, తడిగిరి, శోభకోట, మఠం, అడ్డుమండ, సూకురు, దుర్మం, కొట్నాపల్లి పంచాయతీల్లో పలు గ్రామల గిరిజనులు ఈ అడ్డాకులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. హుకుంపేట వారపు సంతలోనే కాకుండా గుత్తులపుట్టు, కించుమండ, పెదబయలు , అరుకు తదితర వారపు సంతల్లో ఈ అడ్డాకులు గిరిజనులు విక్రయిస్తున్నారు. గిరిజన సహకార సంస్థ కూడా అడ్డాకులను కొనుగోలు చేయాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు. మన్యంలో లభించే అడ్డాకులకు మైదాన ప్రాంతాల్లో చాలా గిరాకీ ఉంది. దీంతో ప్రతి వారం ధరలు పెరుగుతున్నాయని పలువురు చెబుతున్నారు.

అడ్డాకే జీవనాధారం



వేసవిలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పటికి అడ్డాకులు అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్నాం. వారపు సంతల్లో విక్రయిస్తున్నాం. మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ధరలు ఆశాజనకంగా ఉన్నాయి.

– కొర్ర సోమన్న,గిరిజన రైతు, రాతులపుట్టు గ్రామం, హుకుంపేట మండలం

వైఎస్సార్‌సీపీ నేత చొరవతో సమస్యకు పరిష్కారం


క్రషర్‌డస్ట్ వేయిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ

అనంతగిరి: మండలంలోని గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామ సమీపంలో గల వంతెన ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు వర్షాలకు బురదమయంగా మారింది. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన భీమవరం గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రా సూర్యనారాయణ, సోమవారం ఉదయం తన సొంత ఖర్చుతో జేసీబీ తీసుకువచ్చి, వంతెన సమీపంలో ఉన్న క్రషర్ డస్ట్‌ను అప్రోచ్‌రోడ్డు ఇరువైపులా వేయించారు. దీంతో వాహనాల రాకపోకలు ఇబ్బందులు తప్పాయి. వాహనచోదకులు సమస్యను పరిష్కరించినందుకు, సూర్యానారాయణను పలువురు అభినందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వంతెన నిర్మాణ పనులు పూర్తిచేసి, అప్రోచ్‌రోడ్డు ఇరువైపులా సిమెంట్ రోడ్డును వేయాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు.

కళాశాలలో స్వచ్ఛభారత్


చెత్త, పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

అరకులోయ రూరల్: మండల కేంద్రలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులు, కళాశాల సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రం చేసి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీవోలు నాగబాబు, విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు సుజాత, సుందరిరాణి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు


పంచాయతీ కార్యదర్శులతో సమావేశమైన ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో సచివాలయ కార్యదర్శులతో ఎంపీడీవో యాదగిరీశ్వరరావు సోమవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రక్షిత నీటి పథకాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని తరచు తనిఖీలు చేసుకోవాలన్నారు. క్లోరినేషన్ పనులు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. వైఎస్సార్ బీమా సర్వే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

జేవీకే కిట్లు పంపిణీ


విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేస్తున్న విద్యాకమిటీ చైర్మన్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు

ముంచంగిపుట్టు: మండలంలోని కరిముఖిపుట్టు పంచాయతీ కేంద్రంలోని ఎంపీయూపీ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముఖి రాంప్రసాద్, హెచ్‌ఎం వసంత కుమారి చేతుల మీదుగా విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్‌లను పంపిణీ చేశారు. రాంప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు జరుగుతున్నాయన్నారు. జేవీకే కిట్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం


విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రమేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ

కొయ్యూరు: మండలంలోని సింగవరం రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలను ఎంపీపీ బడుగు రమేష్ సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోందన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వ్యవసాయ అధికారి ఉమాదేవి, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, నాయకులు సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

అడ్డతీగల: స్వయం ఉపాధి కోసం చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో కె.బాపన్నదొర, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం దుర్గాప్రసాద్, వివిధ బ్యాంకుల సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా దరఖాస్తులు చేసిన 76 మంది అభ్యర్థులు హాజరయ్యారు. .స్వయం ఉపాధి కోసం చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు తద్వారా ఆర్థిక చేయూత తదితర అంశాలను వివరించారు. దరఖాస్తులను పరిశీలించారు. 17 దరఖాస్తులను రుణ మంజూరుకి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌కి కేటాయించగా 59 దరఖాస్తులను యూనియన్ బ్యాంక్‌కి అప్పగించారు.